కర్నూలు | నంద్యాల
వార్త
26 సెప్టెంబర్ , 2023 మంగళవారం పేజీలు 4

వర్షాలు సకాలంలో కురవాలని యాగంటి ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు జలాభిషేకం

బనగానపల్లె, సెప్టెంబర్25, ప్రభాతవార్త:
బనగానపల్లె మండలంలోని యాగంటి దేవస్థానం నందు సోమవారం వేదపండితులచే వరుణయాగంలో భాగంగా శివపార్వతులకు జలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు లోకనాథ్‌శర్మ(చిన్న) మాట్లాడుతూ యాగంటి క్షేత్రంలో స్వయంభుగా వెలసిన శివపార్వతులు భక్తులు కోరిన కోర్కెలు నెరవేర్చడం జరుగుతుందని భక్తుల నమ్మకం.అలాగే సకాలంలో వర్షాలుపడి రైతులు సంతోషంగా ఉండాలనే సంకల్పంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మరియు ఆలయ అధికారులు వరుణయాగం నిర్వహించారు.ఇందులో భాగంగా శివపార్వతులకు వరుణహోమం, వరుణజపం ,సహస్రఘటాభిషేకాలతోపాటు 1008 కడవలతో జలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.చంద్రశేఖం ్రెడ్డి, ఆలయ పాలక మండలి చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,దస్తగిరిరెడ్డి,పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, శ్రీనివాసులు, వేదపండితులు కిషోర్ కుమార్ శర్మ,మహేష్ శర్మ,సత్యమయ్య శర్మ,రాఘవేంద్ర శర్మ, దేవుడు, ప్రవీణ్,ఆలయ సిబ్బంది ప్రసాద్,రమేష్,శ్రీనివాసరెడ్డి,ఆలయ పాలక మండలి సభ్యులు హనుమానయ్య ,పుల్లారెడ్డి,కుంచె మల్లేశ్వరరెడ్డి, శివారెడ్డి, సుధాకర్,తిమ్మారెడ్డి,చుట్టుపక 2ల గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం 68వ ఈఓగా.. భాధ్యతలు..!

సామన్య భక్తుల సౌకర్యాల్లో ఎలోటు రానివ్వను: ఈఓ పెద్దిరాజు

2లో

అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్ర మైన శ్రీశైలం మహపుణ్య క్షేత్రంకు సోమవారం నాడు నూతన 68 వ కార్యనిర్వ హణాదికారిగా డి.పెద్దిరాజు భాధ్యతలను స్వీకరించారు . మొదటగా ఆయన శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.తదుపరి దేవస్థానం పరిపాలన భవనం వద్దకు చేరుకోని భాధ్యతలను స్వీకరించారు. ఆలయ ఆర్చకులు, వేదపండింతులు వేధ ఆశీర్వచనం వల్లించారు. తదుపరి దేవస్థానం అదికారులతో, సిబ్బందితో ఆత్మిక సమ్మేళనం నిర్వహించారు.

శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త
సమావేశ అనంతరం నూతన ఈఓ పెద్దిరాజుకు, బదిలి అయిన ఈఓ ఎస్.లవన్నకు పలువురు శాలువాలతో,పూలమాలలతో ఘనంగా సత్కంచారు. తదుపరి నూతన ఈఓ డి.పెద్దిరాజు విలేఖర్లతో మాట్లాడుతూ శ్రీభ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామివార్ల ఆశ్శీసులతో దేవస్థానం కార్యనిర్వహణాది కారిగా ఈ రోజు భాధ్యతలను స్వీకరించడం జరిగిందని తెలిపారు.సామాన్య భక్తులకు త్వరితగతిన దర్శనం, కనీసవసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ప్రతిరోజు శ్రీస్వామిఅమ్మవార్లకు జరిగే నిత్యకైంకర్యాలు సేవలన్ని యధావిధిగా కోనసాగుతాయని అన్నారు. దసర,మహశివరాత్రి,ఉగాది పర్వదినాల్లో భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ క్షేత్రంకు ..

పడకేసిన..పారిశుద్ధ్యం..!

- అధికారుల పర్యవేక్షణ కరువు
- మండలకేంద్రంతో పాటు గ్రామాల్లో చెత్తాచెదారం
- రోడ్డుపైన చెత్త కుప్పలా దర్శనం

మండలకేంద్రమైన గడివేములలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారయ్యింది. స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రామాలు స్వచ్ఛత వైపు పయనిస్తుంటే గడివేములలో మాత్రం పారిశుద్ధ్యం పడకేసిందన్న ఆరోపనలు బలంగా వినిపిస్తున్నాయి. అందుకు తగ్గట్టు పారిశుద్ధ్య లోపం స్పష్టంగా కనబడుతోంది.

మండలకేంద్రమైన గడివేములతో పాటు మండలంలోని కొన్ని గ్రామాల్లో కూడా పారిశుద్ధ్య పనులు నిర్వహించడలో కొందరు పంచాయతీ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. దీంతో చెత్తాచెదారం మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో వ్యర్థ పదార్థాలతో కంపు కొడుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే చెత్త ప్రధాన రోడ్లపై కుప్పలు తెప్పలుగా దర్శనమిస్తున్నాయి.

– పట్టించుకోని పంచాయతీ అధికారులు :
మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పంచాయతీ అధికారుల పర్యవేక్షన లోపంతో పారిశుద్ధ్య లోపం స్పష్టంగా కనిపిస్తున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ప్రజలు అనారోగ్యాలబారిన పడుతున్నారు.

– డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తం :
మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో డ్రెయినేజీ వ్యవస్థ నిర్వహణ లోపం, ప్రధాన రహదారులు, ఇండ్ల మధ్య కాలువలు లేకపోవడంతో రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు వాటిలో చెత్తాచెదారంతో వ్యర్థాలతో అస్తవ్యస్తంగా వ్యవస్థ అధ్వానంగా మారిపోయింది. చెత్తాచెదారం పేరుకుపోవడంతో దోమలవ్యాప్తితో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ప్రజలు వాపోతున్నారు.

– చెత్త సేకరణలో పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం....
మండలంలో ప్రతినిత్యం తడి చెత్త పొడి చెత్త సేకరించి దానిని కంపోస్టు ఎరువుగా మార్చాల్సి ఉన్నప్పటికీ చెత్త సేకరణలో పంచాయతీ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారనే ఆరోపనలు వినిపిస్తున్నాయి. అలాగే గ్రామాల్లో, మండలకేంద్రంలో చెత్తసేకరణ విషయంలో అధికారులు నిర్లక్ష్యధోరణి తగదని ప్రజలు మండి పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉంది.

గణపతి బప్పా.. మోరియా..!

: నిమజ్జనోత్సవానికి సర్వం సిద్ధం
: సుంకేసుల డ్యామ్ నుంచి నీరు విడుదల : జిల్లా కలెక్టర్
: భారీ బందోబస్తు ఏర్పాట్లు : జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్
: భారీగా తరలి రానున్న భక్తజన సందోహం

కర్నూలు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :
గణనాథుడిని ఆయన తల్లి గంగమ్మ ఒడి చేర్చే నిమజ్జనోత్సవానికి సర్వం సిద్ధమైంది. నవరాత్రులు విశేష పూజలందుకున్న విగ్నేశ్వరుడు నిమజ్జనానికి తరలిరానున్నాడు. కర్నూలు జిల్లా కేంద్రంలో జరగనున్న నిమజ్జనోత్సవానికి సర్వం సిద్ధమయ్యాయని జిల్లా కలెక్టర్ సృజన పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులతో నీటి కోరత ఉండటంతో ప్రత్యేక చర్యలతో టీబీ డ్యాం నుంచి నీటిని తీసుకువచ్చామని ఆమె పేర్కొన్నారు. ఆ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె వివరించారు. అధికారులకు సైతం ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసి నిమజ్జనోత్సవం ఎలాంటి ఆటంకాలు లేకుండా జరగాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు. అదే క్రమంలో భారీ సంఖ్యలో పోలీసులను మోహరింపజేసి సటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశశామని జిలా ఎస్పీ కృష్ణకాంత్ వివరించారు.

2లో

ప్రతి ఒక్కరు స్వచ్ఛ.. మంత్రాలయానికి పాటుపడాలి

- శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు
- అరవింద్ లింబావళి ఆధ్వర్యంలో స్వచ్ఛ మంత్రాలయం
- వేలసంఖ్యలో పాల్గొన్న భక్తులు

మంత్రాలయం ,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:
సమాజంలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛ మంత్రాలయానికి పాటుపడాలని శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు భక్తులకు పిలుపునిచ్చారు. సోమవారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కర్ణాటక రాష్ట్ర బిజెపి నాయకులు అరవింద్ లింబావళి ఆధ్వర్యంలో స్వచ్ఛ మంత్రాలయం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పీఠాధిపతి స్వయంగా భక్తులతో కలిసి చీపురుపట్టి శ్రీమఠం పరిసరాలను పరిశుభ్రం చేశారు.ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై రాష్ట్రాల నుండేకాక దేశ విదేశాల నుండి వేలసంఖ్యలో భక్తులు మంత్రాలయానికి విచ్చేస్తూ ఉంటారన్నారు.ప్రతి భక్తుడు తమతమ గమ్యస్థానాలకు ఆరోగ్యంగా తిరిగి వెళ్ళాలంటే మంత్రాలయాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కావున ప్రతి భక్తుడు స్వచ్ఛ మంత్రాలయాన్ని పాటించాలన్నారు. అనంతరం శ్రీమఠం పరిసరాలు,శ్రీమధ్వ కారిడార్,తుంగభద్ర నదీతీరం,అన్నపూర్ణ భోజనశాల తదితర ప్రాంతాల్లో పరిశుభ్రం చేశారు.వేలాదిమంది వాలంటీర్లు,భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.పీఠాధిపతి భక్తులకు అనుగ్రహ సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీమఠం మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య ఆనవాళ్లు ఎక్కడా..?

– స్పందన అర్జీలపై తక్షణ పరిష్కారం : జిల్లా కలెక్టరు

నంద్యాల, సెప్టెంబరు 25, ప్రభాతవార్తః
జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా స్వీకరించి అర్జీలపై అధికారులు స్పందించి గడువులోగ పరిష్కరించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని అధికారులను అదేశించారు. సోమవారం స్పందన కార్య క్రమాని కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడారు. జిఈఆర్ సర్వే ఓపెన్‌స్కూల్‌తో సంబంధం లేకుండా అడ్మిషన్ చేయించాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన పనులకు సబంధించిన బిల్లులు వెంటనే అప్లోడ్‌చేస్తే నిధులు ఇస్తామన్నారు. గ్రామాల్లో మున్సిపాలిటిల్లో పారిశుద్ధ్య లోపం స్పష్టంగా ఉందని తగిన చర్యలు తీసుకోవాలని, డిపిఓలను, మున్సిపల్ అధికారులను కలెక్టరు అదేశించారు. ఈనెల 30న హెల్త్‌క్యాంపులను పకడ్బందిగా నిర్వహించాలని అధికారులను అదేశించారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు, కోవెలకుంట్ల మండలం సొదరదిన్నె నివాసి మర్రిబోయిన గంగరాజు 90 శాతం వికలాంగుల సర్టిఫికెట్ ఉందని ఇంటర్ వరకు చదువుకున్నానని ఉపాధి కల్పించాలని కోరారు. ఫ్యాప్టో సంఘం నాయకులు జిపిఎస్ విధానాన్ని మంత్రి మండలిలో ఏకపక్షంగా అమోధించారని దాన్నిరద్దుచేయాలని జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. నంద్యాలమండలం రాయమాల్పురం నివాసి కృష్ణమ్మ తాను ఎస్సీకి చెందిన వ్యక్తినని గత 30 సంవత్సరాల నుండి సీలింగ్ భూమి సర్వేనం.9లో 50 సెంట్లు అనుభవంలో ఉన్నానని దానికి పట్టాదారు పాసుబుక్కు ఇప్పించాలని కోరారు. ఇంకా ఈకార్యక్రమంలో 214 మంది ఆర్జీదారులు తమ సమస్యల పరిస్కారానికి కలెక్టరుకు వినతి పత్రాన్ని అందజేశారు.

ఆరుతడి పంటలు.. సాగు చేయండి

- జేసీ నారపురెడ్డి మౌర్య

కర్నూలు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :
జిల్లాలో వర్ష ప్రభావం తక్కువగా ఉన్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య రైతులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ మౌర్య మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో వర్షపాతం తక్కువగా ఉన్నందున జిల్లాలోని రైతాంగం పప్పు శనగ, జొన్నలు, కొర్రలు తదితర ఆరుతడి పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు.మన రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం 67094 క్వింటాలు పప్పుశనగ విత్తనాలు మన జిల్లాకు కేటాయించారు. ఈ విత్తనాలు జిల్లాలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని, ఈ విత్తనాలు క్వింటాలు రూ 8100/- ధర ఉండగా ప్రభుత్వం 40% సబ్సిడీతో అనగా క్వింటా రైతుకు రూ 3240/- సబ్సిడీ పోగా రైతుకు కేవలం రూ4860/- లకు.అందజేస్తుందన్నారు. ఎకరాకు 40 కేజీలు ప్రభుత్వం అందజేస్తుంది అని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. విత్తనాల తీసుకునే రైతులు రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకొని విత్తనాలు పొందవచ్చునని జాయింట్ కలెక్టర్ రైతులకు తెలియజేశారు .

స్పందన సమస్యలను వేగంగా పరిష్కరించండి

– కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : జగనన్నకు చెబుదాం, స్పందన సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఖిజగనన్నకు చెబుదాం-స్పందనఖి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకూడదని కలెక్టర్ పేర్కొన్నారు. సమస్యలను నాణ్యతతో పరిష్కరిస్తూ, పరిష్కారానికి సంబంధించి అర్జీ దారునికి పంపించే ఎండార్స్మెంట్ స్పష్టంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో డిఆర్ఓ కె.మధు సూదన్ రావు, జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు నాగప్రసన్న లక్ష్మి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చట్టపరంగా న్యాయం చేస్తాం – జిల్లా ఎస్పీ

కర్నూలు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :
జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లాఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 92 ఫిర్యాదులు వచ్చాయి.

ఎంక్వైరీ చేయకుండానే ఓటర్ల జాబితా..!

పత్తికొండ,సెప్టెంబరు 25,ప్రభాతవార్త
మండల పరిధిలోని నలకదొడ్డి గ్రామ విఆర్ఓ బిఎల్ఓగా పనిచేస్తుండగా గ్రామంలో ఇంటింటికి తిరిగి ఓటరు సర్వే చేయకుండ తహశీల్దార్ కార్యాలయంలోనే ఓటర్ల జాబితాని ఫిలప్ చేస్తున్నట్లు ప్రజలు గుసగుసలాడుతున్నారు. 6ఫారం,7ఫారం,8ఫారం గ్రామంలో ఓటర్లను జాబితాలో ఆన్‌లైన్‌లో అప్లై చేయకుండ తహశీల్దార్ కార్యాలయంలోనే ఫిలప్ చేస్తున్నారని వినికిడి. దీనికి సంబంధించిన అధికారులు బిఎల్ఓపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. ఎన్నికల సమయంలో ఎవరు మరణించారు..కొత్త ఓటర్లు ఎవరు చేర్చారో..తెలియని పరిస్థితుల్లో ఈ బిఎల్ఓ(విఆర్ఓ) నిర్లక్ష్యం చేయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్రంలో ధృతరాష్ట్ర పాలన ..!

- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

కర్నూలు న్యూసిటి, సెప్టెంబరు 25, ప్రభాతవార్తః
రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కళ్లుండి చూడలేని ధృతరాష్ట్రని పాలన కొనసాగిస్తున్నారని టిడిపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం టిడిపి కర్నూలు జిల్లా ఇంచార్జీ టిజి భరత్ అధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు నిర్వహిస్తున్న నిరసన, నిరాహారదీక్షలకు సంఘీభావంగా కర్నూలు ధర్నాచౌక్ వద్దకు వెళ్లి సోమిశెట్టి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా నల్లబెలూన్లు ఎగురవేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సోమిశెట్టి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గతంలో తన తండ్రి అధికారాన్ని అడ్డుంపెట్టుకొని 42 వేల కోట్లను దోచుకున్నారని అరోపించారు. దీంతో ఆర్థిక నేరగాళ్ల కోర్టు నిర్ధారించడంతో 16 నెలలు జైలు జీవితాన్ని గడిపారన్నారు. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై బయటకు వచ్చి ఒక్కఛాన్స్ అంటూ రాష్ట్ర ప్రజలను మోసం అధికారానిన చేజిక్కించుకున్నారన్నారు. ఈక్రమంలో 14 సంవత్సరాలు రాష్ట్ర సంక్షేమమే తన ధ్యేయంగా భావించిన మాజీముఖ్యమంత్రి చంద్రబాబుపై కక్షపూరిత రాజకీయాలతో అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా జైలులో పెట్టారన్నారు. అయితే చంద్రబాబు త్వరలోనే కడిగిన ముత్యంలా బయటకు వస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సోమిశెట్టి నవీన్, అబ్బాస్, నాగరాజుయాదవ్, సంజీవ లక్ష్మీ, రాజ్యలక్ష్మి, ముంతాజ్, రామాంజనేయులు, నందిమధు, సత్రం రామకృష్ణుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రియుడి ఇంటి ముందు.. న్యాయం చేయాలని యువతి దీక్ష..!

ఆదోనిటౌన్, సెప్టెంబర్25, ప్రభాతవార్త ;
ఆదోని పట్టణంలోని న్యూ మహాత్మాగాంధీ నగర్‌కు చెందిన ఈరన్న కుమారుడు ఉరుకుంద ఇంటి ముందు ప్రియురాలు నాగవేణి న్యాయం చేయాలని సోమవారం దీక్ష చేపట్టింది. ఈ మేరకు నాగవేణి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత కొన్ని రోజులుగా ఇద్దరూ ప్రేమించుకున్నామని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనను గర్భవతి చేశాడన్నారు. చివరకు పెళ్లి చేసుకోవాలని వెంటపడితే తప్పించుకుని తిరుగుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే ఆ పోలీస్‌స్టేషన్‌లో పెళ్లి చేసుకుంటానని చెప్పాడన్నారు. గత రెండు రోజులుగా ఇంటికి తాళం వేశాడని, దీంతో తాను ఇంటి ముందు కూర్చొని దీక్ష చేపట్టడం జరిగిందన్నారు. తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది.

నంద్యాల జిల్లా డోన్‌లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు

- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం

నంద్యాల విద్య, సెప్టెంబరు 25, ప్రభాతవార్తః
నంద్యాల జిల్లా ఎడ్యూకేషనల్ హాబ్‌గా ఏర్పడడానికి మరో కలికితరాయి నంద్యాల జిల్లాకు రావడం విశేషం. ఇప్పటికే నంద్యాల జిల్లాకు నూతనంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల రావడం, ఓ ప్రైవేట్ వైద్య కళాశాల ఉండడం విశేషం. అయితే నంద్యాల జిల్లాలోని డోన్ పట్టణంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పడానికి కేంద్ర ఆర్థిక వ్యవహార కమిటీ అమోదముద్ర వేసింది. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన కృషితో దశాబ్దాల తరువాత డోన్ మండలానికి జిల్లాస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించింది. ఉచితంగా స్థలం తరగతుల ప్రారంభానికి తాత్కాలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడంతో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. కేంద్ర ఆర్థికశాఖలోని ఎక్స్‌ఫెండేచర్ విభాగం డిప్యూటి డైరెక్టరు జనరల్ హేమాజైస్వాల్ మార్గదర్శకాలు వెలువరించారు. దానిలో భాగంగా నంద్యాల జిల్లాలోని డోన్‌తో పాటు అనకాపలి ,చిత్తూరు జిల్లా మదనపల్లె మండలంలోని వలసలపల్లె గ్రామం, గుంటూరు జిల్లా మాచర్ల మండలం పాలసముద్రం, కృష్ణా జిల్లా నందిగామ వద్ద, గుంటూరు జిల్లా నరసరావుపేట డివిజన్‌కేంద్రం రొంపిచర్ల వద్ద ఎలూరు జిల్లా నూజీవిడు వద్ద ఈకేంద్రీయ విద్యాలయాలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఏపీలో 8 కేంద్రీయ విద్యాలయాలకు అనుమతి ఇవ్వడం విశేషం. ఇప్పటికే అయా గ్రామాల పరిధిలో స్థల సేకరణ పూర్తి అయిందని ఈపాఠశాలలో సిబిఎస్‌లో ఉన్నత చదువులు చదివేందుకు వేలాది మందికి అవకాశం కలగడం విశేషం.

గణపతి బప్పా.. మోరియా..!

(తరువాయి) సోమవారం గణేష్ నిమజ్జనం ఏర్పాట్లలో భాగంగా వినాయక ఘాట్ వద్ద ఏర్పాట్లను కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, మునిసిపల్ కమీషనర్ భార్గవ్ తేజ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్ తర్వాత అంతే ప్రతిష్టాత్మకంగా కర్నూలు నగరంలో జరిగే వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యంగా మున్సిపల్ కార్పొరేషన్, పోలీస్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, ఫిషరీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.. గత ఏడాది లాగే ఈ ఏడాది కూడా అంతే గౌరవంగా నిమజ్జన కార్యక్రమం జరుగుతుందన్నారు.. నిన్నటి వరకు నీటి ఎద్దడి వల్ల కొంత ఇబ్బంది కలుగుతుందేమో అని అనుకున్నామని, అయితే నిన్న కురిసిన వర్షాల కారణంగా టిబి డ్యామ్ ఇన్ఫ్లో పెరగడం వల్ల టిబి డ్యామ్ నుండి నీటిని విడుదల చేయడంతో నీటి ప్రవాహం సమస్య కూడా లేదన్నారు. కర్నూలు నగరంలో రేపు జరగనున్న గణేష్ నిమజ్జనంలో భాగంగా పాఠశాలలకు సెలవు ప్రకటించాలని డిఈఓ కి ఆదేశాలు జారీచేశామన్నారు. కలెక్టర్ వెంట ఎమ్మెల్యే హఫీజ్ఖాన్తో పాటు మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి , ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్యామల తదితరులు వినాయక ఘాట్ను పరిశీలించారు.

గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేందుకు జిల్లా పోలీసు కార్యాలయ పేరడ్ మైదానంలో బందోబస్తు నిమిత్తం వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ సమావేశమై దిశా నిర్దేశం చేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఆదోనిలో గణేష్ నిమజ్జనం చాలా ప్రశాంతంగా ముగిసిందన్నారు. క్షేత్ర స్థాయి సిబ్బంది నుండి క్రింది స్థాయి సిబ్బంది వరకు అందరూ ఒక టీమ్ వర్క్ గా పని చేశారన్నారు. అదే స్ఫూర్తి తో కర్నూలులో గణేష్ నిమజ్జనం పూర్తి చేయాలన్నారు. ప్రతి సంవత్సరం గణేష్ విగ్రహాలు పెరుగుతూ వస్తున్నాయన్నారు. గట్టిగా పని చేయాలన్నారు. నిమజ్జనం ప్రాంతంలో పిల్లలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శోభా యాత్ర జరిగే రహదారులు, కూడళ్లు, నిమజ్జనం వేళ ఎలాంటి ఘటనలు లేకుండా నిఘా ఉంచాలన్నారు. ట్రాఫిక్ కు ఇబ్బందులు కల్గకుండా చర్యలు చేపట్టాలన్నారు విధుల పట్ల ఎక్కడా కూడా అలసత్వం ప్రదర్శించ కూడదన్నారు. నిమజ్జన ఘాట్ దగ్గర విధులు నిర్వహించే వారు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. 24 గంటలు కష్టపడితే గణేష్ నిమజ్జనం ఏలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పూర్తవుతుందన్నారు. నిమజ్జనం పూర్తిగా ముగిసే వరకు విధులు కేటాయించిన స్థానాల్లోనే ఉండాలన్నారు. ఎక్కడైనా , ఏమైనా సమస్యలుంటే సత్వరమే స్పందించాలన్నారు.

శ్రీశైలం 68వ ఈఓగా.. భాధ్యతలు..!

(తరువాయి) భారతదేశం నలువైపుల నుండి భక్తులు వస్తుండడంతో ఈ యొక్క వైభవంను తెలియపరచడంలో పాత్రి కేయుల పాత్ర ఎంతాగానో ఉందన్నారు. అదే విధంగా శ్రీకాళహస్తి, ద్వారకా తిరుమల దేవస్థానంలో తాను ఈఓగా కూడా పనిచేయడం జరిగిందని పేర్క న్నారు. అ అనుభావాన్ని కూడా పురస్కరించుకోని ముందుకుపోవడం జరిగిందని చెప్పారు. ఈక్రమంలోనే దేవదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, కమీషనర్, ధర్మకర్తల మండలి అందరి సహకారంతో పనిచేయడం జరుగుతుందని చెప్పారు. దేవస్థానం పాలనపరమైన అంశాలల్లో ఉధ్యోగులందరు సమిష్టిగా కలసి పనిచేయాలన్నారు.

బోధనలేని బీఈడీ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

కర్నూలు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : కర్నూల్ జిల్లాలో ఉన్న బిఈడి కళాశాలలో తరగతులు, నిర్వహించకుండానే పరీక్షలు ఏర్పాటు చేశారు అని యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్ కార్యదర్శి ప్రకాష్ పీడీఎస్యూ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో బి ఈ డి కళాశాలలో విద్యార్థుల కళాశాలకు రాకుండనే వచ్చినట్టుగా అటెండెన్స్ వేస్తున్నారని, అలాగే ఇతర రాష్ట్రాలు నుంచి బిఈడి విద్యార్థులు అడ్మిషన్స్ తీసుకున్నారని, వారు బ్లాక్ టీచింగ్ చేయకుండా గానే బ్లాక్ టీచింగ్ చేసినట్టు గా కళాశాల యాజమాన్యం అటెండన్స్ వేస్తున్నారన్నారు. దీనికి జిల్లా విద్యా శాఖ అధికారులు తోడు అవ్వడంతో తరగతులు లేవు కానీ విద్యార్థుల హాజరు శాతం ను వేస్తూ విద్యా శాఖ అధికారులు అవినీతి కి పాల్పడుతున్నారు అని ఆరోపించారు. ఇంత జరుగుతున్న రాయలసీమ యూనివర్సిటీ అధికారులు మాత్రం కళాశాలలు ఇచ్చే ముడుపులు తీసుకొని బి ఈ డి విద్యార్థులు సర్టిఫికెట్స్ ని వెరిఫికేషన్ చేస్తున్నారని యూనివర్సిటీ అధికారులు ఇప్పుడు ఏకంగా బి ఈ డి సెమిస్టర్ పరీక్షలు నిర్వహిస్తున్నారు అని వారు అన్నారు. కళాశాలలా యాజమాన్యం మరియు జిల్లా విద్య శాఖ అధికారులు పైన కలెక్టర్ విచారణ చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రకాష్, దివాకర్ ,మధు, తదితరులు పాల్గొన్నారు

29న మండల సర్వసభ్య సమావేషము

కోవెలకుంట్ల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త

ఈ నెల 29వ తేదిన కోవెలకుంట్ల మండల సర్వసభ్య సమావేషము యంపిపి భీమిరెడ్డి రమాదేవి అద్యక్షతన నిర్వహించడము జరుగుతుందని యంపిడిఓ చెప్పారు. ఈ సమావేషము ఉదయం 11గంటలకు నిర్వహిస్తునట్లు అమె చెప్పారు. కావున మండలంలోని అన్ని శాఖల అదికారులు, సర్పంచులు యంపిటిసి హాజరు కావాలని అమె కోరారు.

అత్యాచారయత్నానికి పాల్పడిన నిందితుడు రిమాండ్

కొత్తపల్లి, సెప్టెంబర్25, ప్రభాతవార్త ; మండలం లోని ఎదురుపాడు గ్రామంలో ఓ మహిళపై అత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్సై హుసేన్భాష తెలిపారు. ఎదురుపాడు గ్రామంలో గురువారం రాత్రి ఒంటరి మహిళ పై అత్యాచారయత్నానికి పాల్పడి, పరారిలో ఉన్న దిబ్బన్న అనే వ్యక్తిని సోమవారం కొత్తమాడుగుల సమీపంలో అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించామన్నారు.

ఈఓపిఆర్డిగా మోహన్ చక్రవర్తి నియామకం

జూపాడుబంగ్లా, సెప్టంబర్ 25, ప్రభాతవార్త : జూపాడుబంగ్లా మండల పరిషత్ కార్యాలయంలో ఈఓపిఆర్డిగా మోహన్ చక్రవర్తిని నియమిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఈ మేరకు సోమవవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. జూపాడుబంగ్లాలో ఈఓపిఆర్డిగా పనిచేస్తున్న సుబ్రమణ్యం శర్మ పదోన్నతిపై కడప జిల్లా చెన్నూరు మండలం ఎంపిడిఓగా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో పాములుపాడు ఎంపిడిఓ కార్యాలయంలో ఈఓపిఆర్డిగా పనిచేస్తున్న మోహన్ చక్రవర్తి జూపాడుబంగ్లాకు బదిలీపై వచ్చారు.

పిల్లలు క్రమశిక్షణతో ఎదగాలి

చాగలమర్రి, సెప్టెంబర్25, ప్రభాతవార్త: పిల్లలు విద్యాబుద్ధులు నేర్చుకుని క్రమశిక్షణతో మెలగాలని జిల్లా బాలవికాస్ కన్వీనర్ తిమ్మారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని శెట్టివీడు గ్రామంలో వినాయక చవితి రోజున ప్రారంభించిన సమరసత సేవా ఫౌండేషన్ బాలవికాస్ కేంద్రాన్ని జిల్లా బాలవికాస్ కన్వీనర్ తిమ్మారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలవికాస్ కేంద్రాల్లో పనిచేయుటకు ఎంపిక చేసిన మాతాజీ, ఆచార్యులకు తిరుమల తిరుపతి దేవస్థానం నందు గత నెలలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఇక్కడికి వచ్చే పిల్లలు పూర్తి క్రమశిక్షణగా భారతీయ సంస్కృతిని, పెద్దలు, తల్లిదండ్రులు, గురువులు, తోటి వారి పట్ల గౌరవం, మర్యాద తెలుపుకేనేలా ఎదగడానికి మరియు పాఠశాలలో చెప్పిన అంశాల సందేహాలను తీరుస్తూ పిల్లల మనోభావాలు వికసింపచేసేలా నంద్యాల జిల్లాలో ప్రస్తుతం 21 బాలవికాస్ కేంద్రాలు పనిచేస్తున్నయన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారి సల్లా జైశుక్ అక్కడ ఉన్న దాదాపు 30 మంది పేద విద్యార్థులకు బ్రష్, పేస్టులు పంపిణీ చేశారు. ఎస్ఎస్ఎఫ్ కన్వీనర్ వీరంరెడ్డి భాస్కర్రెడ్డి మాట్లాడుతూ ఇక్కడికి వచ్చే పిల్లలకు వారి పరిశుభ్రం గురించి, ఆరోగ్యం గురించి ప్రతి వారం దాతల సహాయంతో ఇలాంటి బహుమతులు పిల్లలకు అందజేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యోజన ప్రముఖులు రమణయ్య, ధర్మప్రచారక్ నరసింహ, ఎస్ఎస్ఎఫ్ శెట్టివీడు గ్రామ కన్వీనర్ శంకరాచారి, సల్ల ధనుంజయుడు, ఎస్సీ, ఎస్టీ కన్వీనర్ కశినేని ఓబులేసు, దేవాలయ కమిటీ అధ్యక్షులు చిన్నయ్య, మాతాజీ శకుంతల, కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్స్టేషన్ కొరకు స్థల పరిశీలన

హొళగుంద, సెప్టెంబరు 25, ప్రభాతవార్త

మండల పరిధిలోని కోగిలతోట గ్రామంలో సోమవారం విద్యుత్ సబ్స్టేషన్ కోసం విద్యుత్ డిఈ సుధాకర్కుమార్, ఏడి నాగేంద్రప్రసాద్, ఈఈ ఓబులమ్మలు స్థల పరిశీలన చేపట్టారు. కోగిలతోట గ్రామంలో రూ.1కోటి50లక్షలతో త్రీ ఫీడర్ విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే స్థల పరిశీలన చేపట్టినట్లు తెలిపారు. అలాగే విద్యుత్ సబ్స్టేషన్ కొరకు గ్రామ రైతులు స్థలాన్ని ఉచితంగా ఇవ్వడానికి ముందుకు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. 33/11కెవి ఓల్టేజ్ గల విద్యుత్ సబ్స్టేషన్ను ఏర్పాటు చేయడంతో చుట్టుపక్కల ఉన్న సులువాయి, సమ్మతగేరి, ముద్దటమాగి, కోగిలతోట తదితర గ్రామాల రైతులకు లోఓల్టేజ్ సమస్య ఉండదని వారు పేర్కొన్నారు. ప్రతిఒక్క రైతు, గ్రామస్తులు తమకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోగిలతోట రైతులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి భాధ్యత

హొళగుంద, సెప్టెంబరు 25, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ మనందరి భాధ్యత అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నజీర్ అహ్మద్ అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ అమృత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా భారతదేశ 75సం॥ల స్వాతంత్ర్యాన్ని, ప్రజల ఘనమైన చరిత్ర, విజయాలను స్మరించేందుకు ఈ ఉత్సవాలు జరుపుకుంటారన్నారు. ప్రజలు పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. అనంతరం నాదేశం–నాభూమి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు విద్యార్థి స్థాయి నుండి ప్రతిఒక్కరు అలవాటు చేసుకునేలా గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. వాతావరణ ప్రకృతి దృశ్యంలో మార్పు తీసుకురావడానికి సోషల్ నెటవర్క్లా బలాన్ని ఉపయోగించడం లైఫ్ మిషన్లోని మరొక భాగమన్నారు. పర్యావరణ అనుకూల జీవనశైలి అవలంభించడానికి మరియు ప్రోత్సహించడానికి కట్టుబడి ఉన్న ప్రోప్లానెట్ పీపుల్ అని పిలువబడే పర్యావరణ ఔత్సాహికుల ప్రపంచ సైన్యాన్ని రూపొందించాలని కూడా మిషన్ యోచిస్తుందనా న్నారు. తదనంతరం రిటైర్డ్ మిలటరీ నారాయణప్పకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

పత్తికొండ, సెప్టెంబరు 25, ప్రభాతవార్త

పత్తికొండ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని బిజెపి కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు సిసి రంగన్న, బిజెపి మండల అధ్యక్షులు కొత్తపల్లి శంకరయ్య ఆచారి, లీగల్ సెల్ భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యలు రామాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం బిజెపి కిసాన్ మోర్చ రైతు విభాగం ఆద్వర్యంలో స్పందన కార్యక్రమంలో ఆర్డీఓకి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలు, వర్షం సరిగా కురవని కారణంగా రైతులు తమ పంటపొలాల్లో విత్తనాలు వేసిన సక్రమంగా మొలకెత్తలేదని, కొన్ని మొలకెత్తినా పంట చేతికొచ్చే టైంలో వర్షాలు రాలేదని కావున రైతులు అప్పులపాలై అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షనమే డివిజన్లోని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు స్వామినాయుడు, పత్తికొండ మాజీ అధ్యక్షులు కర్ణం చంద్రన్న, మండల ఉపాధ్యక్షులు పులికొండ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం మల్లన్నకు సహస్రదీపార్చనలు

శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్25 ,ప్రభాతవార్త

శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు సోమవారసేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో సా స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు. ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు, హరతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు. అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు. మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్ధంగా దీపార్చన, వెండిరథసేవలు నిర్వహించడం ఆనవాయితి. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ డి. పెద్దిరాజు, అదికారులు, అర్చకస్వాములు, వేద, ఆగమ పండింతులు పాల్గొనా న్నారు.

అభివృద్ధి పనులకు ప్రొటోకాల్ పాటించని ఎమ్మెల్యే

కోడుమూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ; కోడుమూరు పట్టణంలో ఇటీవల మంచి నీటి పథకం ఏర్పాటుకు జరిగిన భూమి పూజ నిర్మాణాలకు కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ ప్రొటోకాల్ పాటించలేదని జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి మునుస్వామి ఆరోపించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు దళిత సర్పంచ్ భాగ్యరత్నకు పిలుపు ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట కోడుమూరు మండల మాల మహానాడు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ధర్నానుద్దేశించి దళిత నాయకులు మునుస్వామి మాట్లాడుతూ రాజ్యంగంలో దళితులు రాజ్యాధికారంలో రావలని చట్టసభల్లో చట్టాలు చేసినా .., ఈ హక్కులపై కోడుమూరు దళిత ప్రజాప్రతినిధులైన కోడుమూరు శాసన సభ్యులు డాక్టర్ సుధాకర్ దళిత సర్పంచులకు ప్రొటోకాల్ ఇవ్వక అవమాన పర్చారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఎమ్మెల్యేతో పాటు స్థానిక గ్రామ పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అధికారులు కూడా ప్రభుత్వ కార్యక్రమాల్లో దళిత సర్పంచ్కు పాల్గొనకుండా పిలుపు ఇవ్వక పోవడతో దళిత సంఘాలును తీవ్ర అవమాన పర్చారని వాపోయ్యారు. అధికారులు అనుసరించిన తీరుపై తాను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోతున్నామన్నారు. ఇక్కడ దళితులకు జరిగిన అవమానంపై త్వరలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన సాగిస్తున్నట్లు ప్రకటించారు.

విప్లవోద్యమానికి అంకితమైన కామ్రేడ్ తిక్కన్న జీవితం

ఆదోని రూరల్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త

కామ్రేడ్ తిక్కన్న జీవితం విప్లవోద్యమానికి అంకితం చేశాడని, తన చివరి శ్వాస వరకు విప్లవ పార్టీలో కొనసాగాడని సిపిఎంఎల్ న్యుడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం విప్లవోద్యమ కార్మిక నేత సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తిక్కన్న ప్రథమ వర్ధంతి సభను సోమవారం పట్టణంలోని మంగళాంజనేయస్వామి కళ్యాణ మండపం నందు విప్లవకారుల మద్య ఘనంగా నిర్వహించారు. ముందుగా కామ్రేడ్ తిక్కన్న చిత్రపటానికి విప్లవశ్రేణులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ తిక్కన్న చిన్నతనం నుండే ఏటీర్ ఆయిల్ మిల్లులో తన కార్మిక పోరాటం మొదలు పెట్టాడన్నారు. ఆదోనిలో అశేష కార్మిక వర్గాన్ని కూడగట్టుకుని కార్మికుల హక్కుల కోసం జరిగే పోరాటాల్లో క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. కామ్రేడ్ తిక్కన్న 2022 సెప్టెంబరు 22న అనారోగ్యంతో మరణించారని ఆయన మరణం విప్లవ పోరాటాలకు తీరని లోటు అన్నారు. కార్మిక వర్గ విముక్తి కోసం పోరాడటమే కామ్రేడ్ తిక్కన్నకు మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి నరసింహులు, నాయకులు శంకర్, అరుణ్, గోపాల్, సిపియుఎస్ఐ జాతీయ నాయకులు కోదండ, సిపిఐ ఎంఎల్ జనశక్తి నాయకురాలు సుజ్ఞానమ్మ, సిపిఐఎంఎల్ న్యుడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, పిడిఎస్యు రాష్ట్ర నాయకులు జునైద్ భాష, రఫీ, నాగరాజు, సోము, ఐఎఫ్టియు నాయకులు చెన్నకేశవులు, సత్యన్న, బాలరాజు, ఉరుకుందు, రామలింగ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం

కర్నూలు విద్య, సెప్టెంబరు 25, ప్రభాతవార్తః సిల్వర్ జూబ్లి కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి వివిఎస్ కుమార్ అధ్యక్షత వహించారు. డా. బడేసాహేబ్ అసోసియేట్ ప్రొఫెసర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బనగానపల్లె, మురళీ అల్ ఇండియా రెడియో డైరెక్టర్ కర్నూలు మొక్కల పెంపకం, రక్తదానం, సమాజ సేవ తదితర ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల గురించి విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. వైస్ ప్రిన్సిపాల్ డా. ప్రసాద్రెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారులు, డా. వెంకన్న, డా. వినోల్య, శ్రీహరిష్ హాజరయ్యారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలపై విద్యార్థులు ప్రతిజ్ఞ చేయించారు. డా. ఎల్లా కృష్ణ, డా. నాగన్న, డా. ఫామిదా తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుతో కంటతడి పెడుతున్న ప్రజానీకం

నంద్యాల సిటి, సెప్టెంబరు 25, ప్రభాతవార్తః రాష్ట్రాభివృద్ధే తన లక్ష్యంగా భావించి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో రాష్ట్ర ప్రజానీకం కంటతడి పెడుతున్నారని టిడిపి నంద్యాల జిల్లా నాయకులు కంచర్ల లింగారెడ్డి తెలిపారు. సోమవారం నంద్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 42 సంవత్సరాలు రాజకీయంలో చంద్రబాబునాయుడు కుటుంబాన్ని సైతం పక్కన పెట్టి రాష్ట్ర సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఇతర దేశాల నుంచి లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తీర్చిదిద్దారని తెలిపారు. ఐటి రంగం అభివృద్ధి చెంది ఎంతో మంది యువతకు ఉద్యోగాలు లభించడంతో వారి తండ్రులు, రైతు కుటుంబాలు అభివృద్ధిలోకి వచ్చాయన్నారు. దీంతో చంద్రబాబు అక్రమ అరెస్టును తెంచుకొని ఆంధ్రప్రదేశ్తో పాటు తెలంగాణ, కర్నాటక, తమిళనాడులోని యువతతో పాటు ప్రపంచ దేశాల్లో ఉన్న ఐటి ఉద్యోగులు అయా దేశాల్లో అందోళనలు చేపడుతున్నారని తెలిపారు.

టిడిపి నాయకుడిని పరామర్శించి మాజీ ఎమ్మెల్యే

నంద్యాల హాస్పటల్, సెప్టెంబరు 25, ప్రభాతవార్తః మండల కేంద్రమైన గోస్పాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు పల్లె విశ్వనాథ్రెడ్డిని ఆయన గుండెకు స్టంట్ వేయించుకున్న విషయం తెలుసుకొని పరామర్శించిన నంద్యాల నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి సోమవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్యవిషయం తెలుసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకొని త్వరగా కోలుకోవాలని కోరారు. ఈయన వెంట మండల కన్వీనర్ చంద్రశేఖర్రెడ్డి, గురునాథ్రెడ్డి, మద్దిలేటి రెడ్డి వెంకటేశ్వర్రెడ్డి, గోస్పాడు వుశేన్, అదినారాయణ, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అప్పు అడగడానికి వస్తే కిడ్నాప్ అని దేహశుద్ధి...

ఆదోనిటౌన్, సెప్టెంబర్, ప్రభాతవార్త ; ఆదోని పట్టణానికి చెందిన శ్యాముల్ అనే వ్యక్తి సి. బెళగల్ గ్రామానికి చెందిన సుదర్శన్ వద్ద రూ.70 వేలు అప్పు తీసుకున్నాడు. దీంతో ప్రతిరోజు సుదర్శన్ శ్యాముల్ను అప్పు ఇవ్వాలని అడుగుతున్నాడని, అందుకు ఈరోజు, రేపు అంటూ మాయమాటలు చెబుతూ తప్పించుకొని తిరుగుతున్నాడని త్రీటౌన్ సీఐ నరసింహరాజు తెలిపారు. సుదర్శన్కు కోపం వచ్చి హవ్వన్నపేటలోని ఓ ప్రయివేట్ పాఠశాలలో శ్యాముల్ కుమారుడు చదువుతున్నాడని తెలుసుకుని, అక్కడికి వెళ్లి కొడుకును మీ నాన్న నాకు డబ్బు ఇవ్వాలని, బైకుపై ఎక్కిస్తుండగా తోటి పిల్లలు కిడ్నాప్ చేస్తున్నాడని అరవడంతో స్థానికులు కిడ్నాప్ చేస్తున్నాడని సుదర్శన్ను దేహశుద్ధి చేసి త్రీటౌన్ పోలీస్స్టేషన్కు అప్పగించినట్లు తెలిపారు.

నేడే శ్రీ చౌడేశ్వరిదేవి దేవస్థానంలో హుండీ లెక్కింపు

– ఆలయ ఈవో రామానుజన్

బనగానపల్లెరూరల్, సెప్టెంబర్25, ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టనున్నట్లు ఆలయ ఈవో వివిఎస్ రామానుజన్ సోమవారం తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో దేవాదాయశాఖ పర్యవేక్షణాధికారి మరియు నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి వారి సిబ్బంది సమక్షంలో ఈ హుండీ లెక్కింపు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

మండల విస్తరణాధికారిగా సుదర్శన్రావు

చాగలమర్రి, సెప్టెంబర్25, ప్రభాతవార్త:

చాగలమర్రి మండల ప్రజాపరిషత్ విస్తరణాధికారిగా ఎస్.ఎస్.ఎస్. సుదర్శన్రావును ప్రభుత్వం నియమించింది. సుదర్శన్రావు చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీ పరిపాలనాధికారిగా విధులు నిర్వహిస్తుండగా అలాగే ఇన్చార్జ్ ఈవోపీఆర్డీవో విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతులు కల్పించడంతో సుదర్శన్రావు మండల ప్రజాపరిషత్ విస్తరణాధికారిగా సోమవారం పూర్తి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రేడ్–1 పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించడం హర్షణీయమన్నారు. ఇందులో భాగంగా మండల విస్తరణాధికారిగా ప్రభుత్వం బాధ్యతలు ఇవ్వడం జరిగిందన్నారు. మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సుదర్శన్రావు తెలిపారు. పలువురు ఉన్నతాధికారులు మేజర్ గ్రామ పంచాయతీ సిబ్బందితోపాటు వైసీపీ జిల్లా సచివాలయాల కో ఆర్డినేటర్ షేక్ బాబులాల్, మండల అధ్యక్షులు వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్రెడ్డి, సీనియర్ నాయకులు, ఎంపిటిసి పత్తినారాయణ, పలువురు అధికారులు అభినందించారు.

ప్రభుత్వ హాస్టల్ వసతిని ఏర్పాటు చేయాలి

దేవనకొండ, సెప్టెంబరు 25, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్టల్ వసతిని ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు మధు, భాస్కర్లు డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంఓల జరిగిన స్పందన కార్యక్రమంలో తహశీల్దార్కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవనకొండ నందు హాస్టల్ వసతిని కల్పించడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలం చెందారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుకొనుటకు వీలుగా ప్రభుత్వ బాలుర వసతి గృహం ఏర్పాటు చేయాలని గతకొన్నేళ్లుగా ప్రభుత్వ పాలకులకు విన్నవించినా ఏమాత్రం ప్రయోజనం లేకపోయిందన్నారు. వసతి గృహం లేకపోవడంతో తల్లిదండ్రులతో పాటు విద్యార్థులు వలస వెళ్తన్నారని వసతి గృహంత ఏర్పాటు చేస్తే పేద, మద్య తరగతి విద్యార్థులు హాస్టల్లో ఉంటూ చదువుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. కావున తక్షణమే ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని ఏర్పాటు చేస

అంగన్‌వాడి కార్యకర్తలను అడ్డుకోవడం దారుణం

దేవనకొండ,సెప్టెంబరు 25,ప్రభాతవార్త : అంగన్ వాడి వర్కర్స్ యూనియన్,అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యం లో సోమవారం విజయవాడలో జరుగుతున్న ధర్నా కార్యక్రమానికి జిల్లా నుండి పెద్దసంఖ్యలో వెళుతున్న అంగన్‌వాడి కార్యకర్తలు,హెల్పర్లను అరెస్టు చేసి చలో విజయవాడకు పోకుండ అడ్డుకోవడం దారుణమని అంగన్‌వాడి వర్కర్స్,హెల్పర్ స్ యూనియన్ నాయకురాలు జ్యోతి,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యూసుఫ్,సిఐటియు మండల అధ్యక్షులు పాండులు పేర్కొన్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం నందు రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడి కార్యకర్తల అక్రమ అరెస్టును నిరసిస్తూ నిరసన వ్యక్తం చేసి తహశీల్దార్ వెంకటేష్ నాయక్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాలు చేసే హక్కు ఉందని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రజాస్వామ్య గొంతుకను మూసివేస్తుందన్నారు. సుప్రీంకోర్టు నియమ,నిబంధనలు అనుసరించి అంగన్‌వాడి కార్యకర్తలు,సహాయకులకు కనీస వేతనాలు అమలు చేయాలన్న సూచనను రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. పిఎఫ్,గ్రాట్యూటీ,ఫించన్ సౌకర్యంపై ప్రభుత్వం కిమ్మనకుండ ఉందన్నారు. వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని,యాప్‌లను రద్దు చేయాలి,సెంటర్లకు నాణ్యమైన సరుకులు రవాణా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రమ్మ,మమత,జానకి,వెంకటలక్ష్మి,సరస్వతి, ఉరుకుందప్ప,లక్ష్మీ,నరసమ్మ,సుజాత,వనిత,సరోజ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికురాలికి రాష్ట్రస్థాయిలో సన్మానం

చాగలమర్రి,సెప్టెంబర్25,ప్రభాతవార్త: చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికురాలు కమలమ్మ రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైంది.రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైన కమలమ్మను విజయవాడలోని పంచాయతీరాజ్ కమిషనరేట్‌లో సోమవారం స్వచ్ఛాంధ్రా రాష్ట్ర సంచాలకులు గంధం చంద్రుడు శాలువతో ఘనంగా సన్మానించి మెమొంటోను అందజేశారు.రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైన కమలమ్మను వైఎస్సార్‌సీపీ జిల్లా సచివాలయాల. గృహసారథుల కన్వీనర్ షేక్ బాబులాల్,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,ఎంపిపి వీరభద్రుడు,ఎంపిటిసి పత్తి నారాయణ,సర్పంచ్ తులశమ్మ,ఉపసర్పంచ్ మహమ్మద్ సోహేల్,వార్డు సభ్యులు,ఎంపిడివో మహబూబ్ దౌలా,ఈవోఆర్డీ సుదర్శన్‌రావు,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు అభినందించారు.

మహిళల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

– దీక్షల్లో పాల్గొన్న బీసీ ఇందిరారెడ్డికి,మహిళలకు సంఘీభావం తెలిపిన టంగుటూరి శీనయ్య

బనగానపల్లెరూరల్,సెప్టెంబర్25,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తూ బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీకి చెందిన మహిళలు సామూహిక రిలే నిరాహార దీక్షలను పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం నిర్వహించారు.ఈ దీక్షల్లో టీడీపీకి చెందిన మహిళలతోపాటు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి,రాష్ట్రథాయ్ బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి పాల్గొన్నారు.ఈ మేరకు దీక్షల్లో పాల్గొన్న బీసీ ఇందిరారెడ్డికి,మహిళలకు నంద్యాల జిల్లా టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య వారికి సంఘీభావం తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు ఎలాంటి ముందస్తు నోటీసులు అందజేయకుండా,ఎఫ్ఐఆర్‌లో తన పేరు లేకపోయినప్పటికి అరెస్ట్ చేయడం చాలా దారుణమన్నారు.ఆయన 45సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎలాంటి కేసులులేని మచ్చలేని మనిషి అని ఆమె తెలిపారు. అలాగే చంద్రబాబు నాయుడిని వెంటనే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.లేనిపక్షంలో టీడీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వా ్యప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు.అనంతరం దీక్షల్లో పాల్గొన్న వారికి టీడీపీ నాయకులు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీకి చెందిన మహిళలు పాల్గొన్నారు.

కామ్రేడ్ తిక్కన్న ఆశయాలను సాధిద్దాం

– ఘనంగా కామ్రేడ్ తిక్కన్న వర్ధంతి వేడుకలు

ఆదోనిటౌన్, సెప్టెంబర్25, ప్రభాతవార్త; విప్లవోద్యమ కార్మిక నేత, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ తిక్కన్న ప్రథమ వర్ధంతి వేడుకలను సోమవారం స్థానిక మంగళ ఆంజనేయస్వామి కళ్యాణ మండపంలో విప్లవకారుల మధ్య ఘనంగా జరిగింది. ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సభలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ తిక్కన్న జీవితం విప్లవోద్యమానికి అంకితమని చెప్పారు. ఆయన సేవలు మరువ లేనివన్నారు. ప్రతిఒక్కరు ఆయన ఆశయ సాధనకై శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్, నాగరాజు, రఫీ, బాషా, జునైద్, సత్యన్న, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

అవోపా ఆధ్వర్యంలో ఘనంగా ఫార్మాసిస్ట్ డే వేడుకలు

ఆదోనిలీగల్, సెప్టెంబర్25, ప్రభాతవార్త ; ఆర్యవైశ్య అఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) మరియు మహిళా విభాగ్ వారిచే సోమవారం ఫార్మాసిస్ట్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సమాజానికి ఎనలేని సేవలు చేస్తున్న వారిని సన్మానించామని ఆదోని పట్టణ అవోపా ప్రెసిడెంట్ వంకదారు శ్రీనాథ్‌గుప్తా, సెక్రటరీ మిరియాల శ్రీధర్ తెలిపారు. డాక్టర్ తర్వాత డాక్టర్ లాంటి వారని, సమాజంలో విలువైన పాత్ర కలవారు ఫార్మాసిస్ట్ అని చెప్పారు. ఈ సందర్భంగా ఫార్మాసిస్టులు మిరియాల శ్రీధర్, సాయిగణేష్, మురళీ, శ్రీనివాస్, పవన్, కాశీనాథ్, మంజునాథ్ తదితరులను అవోపా సభ్యులు శాలువాలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అవోపా సభ్యులు ప్రతాప్, ఈరన్నశెట్టి, రఘు, రంగా, సంగీత, మమతశ్రీ, బిందు తదితరులు పాల్గొన్నారు.

అరుణాచలంకు స్పెషల్ బస్సు

నంద్యాల టెక్కె, సెప్టెంబర్ 25, ప్రభాతవార్తః ప్రతి పౌర్ణమికి నంద్యాల డిపో నుండి అరుణాచలంకు ప్రతే ్యక సూపర్ లగ్జరీ బస్సు నడుపుతున్నట్లు డిపో మేనేజరు గంగాధర్‌రావు తెలిపారు. ఈనెల 28వ తేదిన పౌర్ణమి రోజున ఉదయం 6 గంటలకు బయల్దేరుతుందని ఈబస్సు వెళ్లే మార్గంలో కాణిపాకం దర్శనం తరువాత అరుణాచలంకు రాత్రి చేరుకుంటుందని తెలిపారు. గిరి ప్రదక్షణ మరియు దర్శనం అనంతరం మరుసటి రోజు సాయంత్రం బయలుదేరి వేలూరులోని స్వర్ణదేవాలయం దర్శనం చేసుకుని నంద్యాలకు చేరుకుంటుందని తెలిపారు. బస్సు చార్జీ రూ.1750లు రానుపోను చార్జీగా నిర్ణయించామని రిజర్వేషన్ బస్సు డిపో నందుగాని ఆన్‌లైను ద్వారా చేసుకోవచ్చని మేనేజరు తెలిపారు.

మైఫర్‌లో ఘనంగా వరల్డ్ ఫార్మసిస్టు డే వేడుకలు

కర్నూలు విద్య, సెప్టెంబరు 25, ప్రభాతవార్తః కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మదర్ థెరిసా ఫార మ్సీ కళాశాలలో సోమవారం ఘనంగా వరల్డ్ ఫార్మసిస్టు డే వేడుకలు జరిగాయి. ఈసందర్భంగా విద్యార్థులు ఫార్మసిస్టు యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తు కళాశాల నుంచి గాయత్రీ ఏస్టేట్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. వరల్డ్‌ఫార్మసిస్టు డే థీమ్ 2023 ఫార్మసీస్ట్రేంథింగ్ ది హెల్త్ సిస్టం ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కర్నూలు మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.సాయిసుధీర్ పాల్గొని విద్యార్థులకు ఫార్మసి యొక్కను మెడిసిన్ కనుగొనడంలోను, వాటిని ఉపయోగించడంలోను ఎటువంటి సైడ్ ఎఫెక్టు లేకుండా ఉపయోగించడానికి ఫార్మసిస్టులో ఎంతో అవసరం వారికి వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలు ఉన్నాయని అలాగే విదా ్యర్థులతో ముఖాముఖీ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టరు డా.ఆదిమూలపు సతీష్, ఫార్మసిస్టు నిపుణుల కొరత ఎక్కువగా వున్నదని రాబోయే కాలంలో వీరికి మంచిగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఈసందర్భంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా.జె రవికుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మరియు ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.కాసర్ల సురేష్, అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

కురుబలు అన్నిరంగాల్లో రాణించాలి

ఆస్పరి,సెప్టెంబరు 25,ప్రభాతవార్త : కురుబలు ఆర్థికంగా,రాజకీయంగా,సామా జికంగా అన్నిరంగాల్లో రాణించాలని బళ్లారి డిప్యూటీ మాజీ మేయర్ శశికళ,కృష్ణమోహన్‌లు అన్నారు. సోమవారం ఆస్పరి సమీపంలో ఉన్న రామతీర్థం క్షేత్రంలో మాదాసి,మాదారి కురువ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆద్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల కురుబల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా బళ్లారి డిప్యూటీ మాజీ మేయర్ శశికళ,కృష్ణమోహన్ దంపతులు పాల్గొని మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో కురుబలు రాజకీయంగా ఉన్నత స్థాయిలో ఉన్నారని,వారిని ఆదర్శంగా తీసుకుని ఏపిలో కూడా కురుబలు రాజకీయంగా ఎదుగుదలకు కృషి చేయాలని తెలిపారు. ఆలూరు నియోజకవర్గంలో కురుబలందరు ఏకతాటిపైకి వచ్చి అన్ని విధాలుగా చైతన్యం అవ్వాలన్నారు. త్వరలో నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు పట్టణంలో మాదాసి,మాదారి కురుబ మహాగర్జన సభను వేలాదిమందితో నిర్వహించి కురుబల సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. ఈ సమావేశంలో కురువ సంఘం నాయకులు మాజీ సర్పంచ్ మల్లేష్,సచివాలయ కన్వినర్ రాజన్న,నాగేంద్రయ్య,జికె వీరేష్,శివన్న,భీమన్న,నాగభూషణం,రంగన్న, కృష్ణ,నల్లన్న,కురుబ సామాజిక వర్గం వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,మండల మాజీ ప్రజాప్రతినిధులు,ఆలూరు తాలుక మాదాసి,మాదారి కురువ కమిటీ సభ్యులు,గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

నగర ప్రజలకు 28న నీటి సరఫరాకు అంతరాయం

కర్నూలు మున్సిపల్, సెప్టెంబరు 25, ప్రభాతవార్తః కర్నూలు నగర పాలక సంస్థ ప్రజలకు అంతర్జాతీయ ఫంక్షన్‌హాల్ సమీపంలో 500 ఎంఎం డిఐఏ డి.ఐ. పైపులైన్ యొక్క మరమ్మత్తులు చేపట్టడం ద్వారా పలు ప్రాంతాలకు అనగా అబ్బాస్ నగర్, ఉద్యోగ నగర్, శరీన్ నగర్, రాఘవేంద్రనగర్, ముజఫర్ నగర్, పోలీస్ కాలనీ, పంచరత్న కాలనీ, శివప్ప నగర్, నిర్మల్ నగర్, వాసవినగర్ (వార్డు నంబర్లు 27,29,30,31,32,34,35మరియు36) వార్డులకు 28-09-2023న నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. నగర ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాల్సిందిగా కోరారు.

జంగమ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

కల్లూరు, సెప్టెంబరు 25, ప్రభాతవార్తః కర్నూలు జిల్లా జంగమ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా విశ్వేశ్వరయ్య, కార్యదర్శిగా బసవరాజు, కోశాధికారిగా శంకర్‌రావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశైలం ట్రస్ట్‌బోర్డు మెంబరు విరుపాక్షయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన ఎన్నుకోబడ్డ కమిటీ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. జంగమ కులస్థులకు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెలే ్య, ఎమ్మెల్సీ ్స. జడ్పీటిసి స్థానాలను కేటాయించాలని నూతన అధ్యక్షుడు విశ్వేశ్వరయ్య రాజకీయ పార్టీ నాయకులను కోరారు. ఈకార్యక్రమంలో జంగమ మహేశ్వర సంక్షేమ సంఘం టౌన్ బాడీ మరియు ఆధోని, ఎమ్మిగనూరు వివిధ సంఘాల అధ్ యక్షులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఫ్యాన్లు బహుకరణ

మహానంది, సెప్టెంబర్ 25, ప్రభాతవార్తః ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానంది దేవస్థానంనకు సీలింగ్ ఫ్యాన్లు దాతలు బహుకరించినట్లు ఆలయ సూపరింటెండెంట్ ఓ. వెంకటేశ్వర్లు తెలిపారు. దేవస్థానం నందలి గోశాలకు సుమారు 21 సీలింగ్ ఫ్యాన్లను అహోబిలంకు చెందిన రంగారావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు దేవస్థానం ఆలయానికి విరాళంగా 21 ఫ్యాన్లను బహుకరించారు. వాటి విలువ సుమారు రూ.58 వేలు ఉంటుదని ఆలయ అధికారులు తెలిపారు. ముందుగా స్వామి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దాతలను సన్మానించారు. వేదపండుతులు శాంతారామ్ బట్, శరబయ్య, దాతలు తదితరులు పాల్గొన్నారు.

అక్టోబరు 19నుండి దేవరగట్టు మాలమల్లేశ్వర బన్ని ఉత్సవాలు ప్రారంభం

హొళగుంద.సెప్టెంబరు 25,ప్రభాతవార్త : రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి దసరా బన్ని ఉత్సవాలు అక్టోబరు 19వ తేదీ నుండి అంగరంగ వైభవంగా ప్రారంభమై 28వ తేదీన ముగుస్తాయని ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అక్టోబరు 19న నెరణికి గ్రామ అర్చక,పురోహితులచే గణపతి పూజ,స్వాముల వారికి కంకణాధారం,నిశ్చితార్థం,ధ్వజారోహణం,24న విజయదశమి(బన్ని),మాంగళ్యధారణ,కళ్యాణోత్స వం,జైత్రయాత్ర,ముళ్లబండ, పాదాలకట్ట,రక్తపడి(రక్త తర్పణం చేయుట)మీదుగా సమీవృక్షం చేరుట,25న ఉదయం నెరణికి గ్రామ ఆలయ పూజారిచే దైవవాణి(కాణికం),26న నెరణికి గ్రామ అర్చక,పురోహితులచే స్వామి వారికి పంచామృతాభిషేకం,రుద్రాభిషేకం, బండారు అర్చన,రథ సంస్కారం,రథాంగ హోమం,సాయంత్రం అశేష భక్తజనం మధ్య రథోత్స వంజరుగునని తెలిపారు. 27న ఉదయం గొరవయ్యల ఆటలు,గొలుసు తెంపుట, సాయంకాలం దేవదాసినిల క్రీడోత్స వం, వసంతోత్స వం,సాయంత్రం కంకణ విసర్జన కార్యక్రమం జరుగునని,28న శ్రీ మాలసాహితి మల్లేశ్వర స్వాముల ఉత్స వ మూర్తులు నెరణికి గ్రామం చేరడంతో బన్ని ఉత్స వాలు ముగుస్తాయన్నారు.

పాఠశాలలకు స్పోర్ట్సుకిట్లు పంపిణీ -మండల విద్యాశాఖాధికారి సుభాన్

పగిడ్యాల, సెప్టంబరు 25,ప్రభాతవార్త : పగిడ్యాల మండలంలోని అన్ని పాఠశాలలకు స్పోర్ట్సుకిట్లు పంపిణీ చేసినట్లు మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ తెలిపారు. సోమవారం మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ మాట్లాడుతూ మండల పరిధిలోని నెహ్రూనగర్ జెడ్పీపాఠశాల, ముచ్చుమర్రి, పగిడ్యాల, ప్రాతకోట జెడ్పీపాఠశాల, లక్ష్మాపురం అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల, కేజీవీబి పాఠశాల, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలున్నాయన్నారు.మొత్తం 29పాఠశాలలకు స్పోర్ట్సుకిట్లు పంపిణీ చేశామన్నారు. స్పోర్ట్సుకిట్ల వల్ల విద్యార్థినీ, విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగావుంటుందన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమన్నారు. విద్యవిజ్ఞానాన్ని, క్రీడలు శారీరక దారుఢ్యాన్ని మానసిక వికాసాన్ని పెంపొదిస్తాయనీ అన్నారు. పంపిణీ చేసిన స్పోర్ట్సుకిట్లను అయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులకు అందజేయడం జరుగుతుందనీ మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విధ్యాశాఖాధికారి -2 మురళీమోహన్‌రెడ్డి అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

:– రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి హనుమంతు

ఆలూరు,సెప్టెంబరు 25,ప్రభాతవార్త : ఆలూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి హనుమంతు,మండల కార్యదర్శి ఈరన్నలు డిమాండ్ చేశారు. సోమవారం రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం,కౌలురైతు సంఘం ఆద్వర్యంలో ఆలూరు తహశీల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించి తహశీల్దార్ రామాంజనేయులుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో 25మండలాలు ఉండగా అన్ని మండలాల్లో వర్షాపాత పరిస్థితుల వలన సాగైన పంటలకు అప్పులు చేసి వేలాదిరూపాయలు పెట్టుబడి పెట్టి పత్తి,వేరుశనగ,మిర్చి,మొక్కజొన్న, కంది,మినుము వంటి పంటలు వర్షాలు లేక తమ కళ్లెదెటే ఎండిపోయాయన్నారు. రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం,వ్యవసాయ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రాప్ నమోదు చేయడంలో సర్వర్ ప్రాబ్లమ్,నెట్‌వర్ క్ ప్రాబ్లమ్,యాప్‌డౌన్‌లోడ్ కాకపోవడం వంటి కారణాలతో పంటలను సక్రమంగా చేయడంలో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. రైతులకు, కౌలురైతులకు రూ.2లక్షల రుణాలు మాఫీ చేయాలని,రబీ పంటకు అవసరమైన విత్తనాలు రైతులకు ఇచ్చి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు తిమ్మప్ప,నాగరాజు,రైతుసంఘం నాయకులు పరమేష్ గౌడ్,అళ్లప్ప,వీరేష్,గాదిలింగ,రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసం తపించే వ్యక్తి చంద్రబాబు -గౌరు

నందికొట్కూరు,సెప్టెంబర్ 25,ప్రభాత వార్త: రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం తపించే నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని కేవలం రాజకీయ కక్షతో వైకాపా ప్రభుత్వం ఆయనను అక్రమ కేసులో అరెస్టు చేశారని నియోజకవర్గం ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి నాయకులు చేపట్టిన రిలే నిరాహారదీక్షను ఆయన సంధర్శించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి నియంతలా వ్యవహరిస్తూ హైదరాబాబద్ నుండి ఐ ఉద్యోగులు స్వచ్ఛంధంగా శాంతియుతంగా రాజమండ్రిలో సంఘీబావం తెలిపేందుకు వస్తుంటే పోలీసులు వారిని అడ్డుకొని ఎమర్జెన్సిని తలపిస్తున్నారని, స్కిల్ స్కాం కేసులో ఎలాంటి అవినీతి జరగకపోయిన చంద్రబాబుకు ప్రజలలో వస్తున్న ఆదరణను చూచి తనకు ఓటిమి తప్పదని ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నాడన్నారు. రానున్న 2024 ఎన్నికలలో నారా చంద్రబాబునాయుడు అధికారం చేపట్టడం జరుగుతుందని, ప్రభుత్వం ఎన్నికుట్రలు చేసిన ప్రజలు టిడిపి వెంట ఉన్నారని దీక్షలో ఉన్న టిడిపి నాయకులను ఆయన అభినంధించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు జయసూర్య, ఐటిడిపి మూర్తుజావలి మాజీ సర్పంచ్ కలీలుల్లాబేగ్, న్యాయవాది నాగముని, తెలుగు యువత జిల్లా ఉపాధ్యాక్షులు మద్దిలేటి, జమీల్, స్తానిక నాయకులు పాల్గొన్నారు.

27న ప్రపంచ పర్యాటక దినోత్సవం

కర్నూలుకలెక్టరేట్,సెప్టెంబర్25,ప్రభాతవార్త: సెప్టెంబర్ 27న జరపబోయే ప్రపంచ పర్యాటక దినోత్స వాన్ని పురస్కరించుకుని వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా పర్యాటక మరియు సాంస్కృతిక అధికారిణి పి.విజయ ఒక ప్రకటనలో తెలియజేశారు.ప్రపంచ పర్యాటక దినోత్స వాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక సిల్వర్ జూబ్లీ కాలేజి బి క్యాంప్ నందు సాయంత్రం 5 గంటలకు ప్రముఖ ప్రసిద్ధిగాంచిన కూచిపూడి నృత్యకళాకారిణి శ్రీమతి అంబికా గారిచే కూచిపూడి నృత్యం మరియు సినీ పరి శ్రమ కొరియోగ్రాఫర్ డాల్‌కింగ్ మోహన్‌బాబుచే మిమిక్రీ మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలు జరపబడును.ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజాప్రతినిధులు మరియు ఉన్నతాధికారులు పాల్గొనుదురు.కావునా ఈ కార్యక్రమంలో అందరు పాల్గొని జయప్రదం చేయాల్సి వందిగా జిల్లా పర్యాటక శాఖ కోరడమైందని విజయ తెలిపారు.

మురికి కాల్వ నిర్మాణాలకు భూమి పూజ

కోడుమూరు,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ః స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర మండల గ్రాంట్ కింద రూ.6లక్షలతో ఏర్పాటు చేయబోయే మురికి కాల్వ నిర్మాణాలకు సోమవారం కోడుమూరు మండల అధ్యక్షురాలు రూతమ్మ భూమి పూజ చేశారు. ఈ ప్రాంతంలో మురికి కాల్వ లేక ఇక్కడి నుంచి మురికి నీరు అంతా రోడ్లపై ఎక్కి పారడంతో ఈ మార్గాన వెళ్లే పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ సమస్యపై ఇది వరకే మండల సమావేశంలో మురికి కాల్వ నిర్మాణంపై సభ్యులతో తీర్మాణం చేశారు. ఈ మేరకు మురికి కాల్వ ఏర్పాటుకు అధికారులు శ్రీకారం చుట్టడంతో ఇక్కడ ఉన్న పలు వ్యాపార సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు జడ్పీటీసీ సభ్యుడు బరుసు రఘునాథ్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ భాగ్యరత్న,ఆంధ్రయ్య,ఎంపిడివో చంద్రశేఖర్,పంచాయతీ వార్డు సభ్యులు ఆకుల రవి,మండల ఉపాధ్యక్షులు విజయకుమార్‌రెడ్డి,మండల వైసీపీ కన్వీనర్ రమేష్‌నాయుడు,లింగమూర్తి,సిపిఐ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ భూములను కాపాడండి

ఉయ్యాలవాడ,సెప్టెంబర్25,ప్రభాతవార్త: మండల పరిధిలోని పుచ్చకాయలపల్లె గ్రామంలో ఉన్నటువంటి దేవాలయాలకు సంబంధించినటువంటి భూములను కాపాడాలని అదే గ్రామానికి చెందిన కాకనూరు గురు సురేష్‌రెడ్డి కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకనూరు గురివిరెడ్డి అనే అతను గత 40 సంవత్సరాల నుండి బోడెమ్మనూరు గ్రామ రెవెన్యూ పరిధిలో గల 722 సర్వేనంబర్‌లోగల 274 ఎకరాలభూమిని(శ్రీ దత్తా త్రేయ స్వామి మాన్యం)భూమిని ఆక్రమించుకోని సాగుచేస్తున్నారన్నారు.ఇది వరకే ఈ విషయమై జిల్లా దేవాలయ శాఖ అధికారి కార్యాలయం నంద్యాల వారికి ఫిర్యాదు (స్పందన, ఎన్ఎన్‌డీ 202308062550) ఫిర్యాదు చేశామని వారు కూడా ఈ విషయమై విచారణ చేపట్టారన్నారు.ఈ విషయమై తహసీల్దార్ రవికుమార్‌కు కూడా సోమవారం నిర్వహించిన స్పందనలో తెలపడం జరిగిందన్నారు. వెంటనే తహసీల్దార్ స్పందించి ఆక్రమణదారుడి పై చర్యలు తీసుకోవాలని వారు కోరడం జరిగింది.

కొత్తపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

కొత్తపల్లి,సెప్టెంబర్25,ప్రభాతవార్త ; కొత్తపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఏ.రాజశేఖర్,ఏపీ వ్యవసాయకార్మికసంఘం జిల్లా సహాయకార్యదర్శి ఎన్.స్వాములు అన్నారు.వారు సోమవారం మండల కేంద్ర తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో సకాలంలో సరైన వర్షాలు లేక పంటలన్ని దెబ్బతిన్నాయని ఈ ఖరీఫ్‌సీజన్ లోవర్షాలు లేటుగా రావడంతో జులై లో వేసిన మొక్కజొన్న,పత్తి,సోయాబీన్,వరి విత్తన

శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో డైరెక్టర్ లారెన్స్

మంత్రాలయం,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై ప్రముఖ దర్శకుడు,కొరియోగ్రాఫర్ రాఘవ లారెన్స్ సోమవారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీ మఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికా రు.శ్రీ మఠం ఆనవాయితీ ప్రకారంముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేం ద్రస్వామి మొమెంటో,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వ దించారు. వీరివెంట శ్రీమఠం మేనేజర్ ఎస్కె శ్రీనివాసరా వు,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తితదితరులు ఉన్నారు.

ఆర్టీసీ బస్సులకు అధికార పార్టీ జెండాలా

నందికొట్కూరు,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త: ఆర్టీసీ బస్సులకు వైకాపా జెండాలు కట్టి తిప్పడం ఏమిటని దీనిపై అధికారులు పట్టించుకోవడంలేదని వెంటనే వాటిని తొలగించాలని బిజేపి నాయకులు గూడూరు రవికుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. గత నాలుగు రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా పర్యటనకు వచ్చారు. అక్కడి సమావేశానికి ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ బస్సులు తరలించారు. అప్పుడు వెళ్ళిన బస్సులకు పార్టీ జెండాలు కట్టారు. నాలుగు రోజులు అయిన పార్టీ జెండాలు ప్రభుత్వ వాహనాలకు పెట్టడంపై ఆయన విమర్శించారు. ఇప్పటికైన ఆర్టీసీ అధికారులు స్పంధించి .జెండాలను తొలలగించాలని ఆయన కోరారు.

తెదేపా నాయకులపై దాడులు సిగ్గుచేటు

:- టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ

ఆదోని రూరల్,సెప్టెంబరు 25,ప్రభాతవార్త : మండల పరిధిలోని అలసందగుత్తి గ్రామంలో వైసిపి నాయకులు తెదేపా నాయకులపై దాడులు చేయడం సిగ్గుచేటని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. సోమవారం స్థానికంగా ఓ ప్రైవేటు ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న టిడిపి నాయకులను ఆదివారం రాత్రి కృష్ణమ్మ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెదేపా నాయకులు రాముడు,రామాంజిని,కేశప్ప, వీరేష్,నాగార్జున,మహిళ రాజేశ్వరి,పెద్దవీర, నాగరాజు, చిన్న సోమన్న,నాగార్జునలపై వైసిపి నాయకులు కావాలనే రాళ్లతో దాడి చేసి విచక్షణరహితంగా కొట్టి టిడిపి నాయకులను భయభ్రాంతులకు గురి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఇలా దాడులకు తెగబడడం ఎంతవరకు సమంజసమన్నారు. వైసిపి నాయకులు రాజకీయంగా ఎదుర్కోలేక టిడిపి నాయకులపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి దాడులకు టిడిపి నాయకులు ,కార్యకర్తలు బెదిరేది లేదని కృష్ణమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, వడ్డేమాన్ గోపాల్,మాజీ ఎంపిపి మురళీ,గిరిదర్,భరత్,వీరేష్,నాయకులు పాల్గొన్నారు.

క్షేత్ర అబివృద్ధి పనులను పరిశీలించిన ఈఓ పెద్దిరాజు

శ్రీశైలంప్రాజెక్టు,సెప్టెంబర్25,ప్రభాతవార్త : శ్రీశైలదేవస్థానం నూతన ఈఓ పెద్దిరాజు సోమవారంనాడు సాయంకాలం క్షేత్రంలోని భ్రామరీపుష్పవనం,గోసంరక్షణ శాల, నక్షత్రవనం,గణేష్ సదనం,తదితర అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ పరిశీలనలో పూల తోటల దిగుబడి,మొక్కల పెంపకంపై వివరాలు అడిగితెలుకున్నారు. గోసంరక్షణశాలలో గ్రాసం కోనుగోలు,విభూతి తయారి మొదలైన విషయాలను గోశాల అదికారులను అడిగితెలుసుకున్నారు.అదే విధంగా వలయదారి మార్గం,నక్షత్రవనం, గణేష్‌సదనం,తదితర వాటి వివరాలను ఇంజనీరింగ్ అదికారులను అడిగితెలుసుకున్నారు.ఈ పరిశీలనలో ధర్మకర్తల మండలి సభ్యులు ఓ.మదుసుదన్‌రెడ్డి,ఈఈలు మురళీధర్‌రెడ్డి,రామకృష్ణ,ఇన్‌చార్జ్ డిఈఈ చంద్రశే ఖరశాస్త్రి, ఏఈ భావన్,హెరిటకల్చర్ అధికారి లోకేష్,శ్రీశైలప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

జగన్ నిరంకుశ పాలనకు 2024లో ప్రజలే బుద్ధిచెబుతారు..!

:- 13వ రోజు ఉరితాళ్లతో విన్నూత్న నిరసన

:- తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు

ఆదోని,సెప్టెంబరు 25,ప్రభాతవార్త : జగన్ నిరంకుశ పాలనకు 2024ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలే తగిన బుద్ధిచెబుతారని తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు అన్నారు. సోమవారం పట్టణంలో తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెదేపా ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు ఆద్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద 13వ రోజు ఉరితాళ్లతో విన్నూత్నంగా నిరసన తెలిపి రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు సంఘీభావంగా ఆదోని యాదవ సోదరులు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఉమాపతినాయుడు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్ ఉన్న నాయకుడని,రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం కోసం అహర్నిషలు శ్రమించారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించారన్నారు. అదే వ్యవహారంలో తప్పుడు కేసు పెట్టి అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అన్ని స్థానాల్లో విజయం సాధించి తెదేపా అధికారంలోకి రావడం తథ్యమన్నారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి ఇవే చివరి ఎన్నికలు అని ప్రజలు ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్ జైలుకు వెళ్లాడు కాబట్టే..చంద్రబాబును కూడా జైలులో ఉంచాలనే దురుద్దేశ్యంతో జగన్ చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టించి అరెస్టు చేయించారని మండిపడ్డారు. చంద్రబాబు కోసం ఎన్నిరోజులైనా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. దీక్షలో యదవ సోదరులు నెట్టెకల్ నాగరాజు,కార్వన్‌పేట వీరేష్,దొడ్డనగేరి హనుమేష్,విరుపాపురం ముని,బసవరాజు,కొత్తూరు పెద్దనరసింహులు,గోవర్ధన్,అర్జున్, సలకలకొండ ఉరుకుందప్ప,ఇంద్రనగర్ బాబులు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో సాకరె మారుతిరావు,రామస్వామి ,శ్రీనివాసాచారి,తిమ్మప్ప,వీరేష్,ప్రతాప్‌రెడ్డి,బుద్దారెడ్డి, శివప్ప,షాదుల్లా,అల్తాఫ్,రంగన్న,గోపాల్,జగదీష్,మాభాష ,మల్లికార్జున,గోవిందప్ప,శంకర్,బసవరాజు,సున్నంబట్టి లక్ష్మన్న,వలమన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు :- చంద్రబాబు అక్రమ అరెస్టుతో ప్రజాస్వామ్యానికి చీకటిరోజులు ఏర్పడ్డాయని తెదేపా సీనియర్ నాయకులు మదిరె భాస్కర్‌రెడ్డి,మాన్వి దేవేంద్రప్ప,సౌదీ రవూఫ్‌లు అన్నారు. సోమవారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా అంబేద్కర్ విగ్రహం వద్ద 12వరోజు రిలేని రాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ స్కీంను స్కాంగా మార్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. కేవలం చంద్రబాబుపై ఉన్న కక్షతోనే బాబుని అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే చంద్రబాబుపై కేసులు పెట్టి వేధిస్తున్నారని ఇందుకు భవిష్యత్తులో ఆ పార్టీ నాయకులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. చంద్రబాబు తెలుగు రాష్ట్రాలకు చేసిన అభివృద్ధి,సంక్షేమాన్ని వారు కొనియాడుతూ జగన్‌రెడ్డి చేస్తున్న అక్రమాలు,అరాచకాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సాంబగల్ ఫకృద్దీన్,సోమశేఖర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రామచంద్ర,మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, శ్రీనివాసులు,మల్లేశ్వరప్ప,మద్దికెర రామకృష్ణ,మైనార్టీ ఎండి హుస్సేన్,బద్రిస్వామి,కన్నె జగదీష్,నారాయణపురం షాషావలి,కారుమంచి రాముడు,మదిరె గోవిందు,నాగరాజు,పరమేష్,తిమ్మప్ప,శేఖన్న,శ్రీనివాస్, తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలు అభివృద్ధి చెందింది వైకాపా జగనన్న ప్రభుత్వంలోనే

-పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

-అసెంబ్లీలో మహిళ సాధికారత గురించి మాట్లాడిన పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి

వెల్దుర్తి,సెప్టెంబర్25,ప్రభాతవార్త : మహిళలు అభివృద్ధి చెందింది అంటే అది వైకాపా జగనన్న ప్రభుత్వంలోనే అని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.అమరావతిలోని వెలగపూడి అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా సోమవారం పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవికి తమ్మినేని సీతారాం మాట్లాడేందుకు అనుమతి ఇచ్చారు.దీంతో ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు.వైఎస్సార్ ఆసరా, చేయూత,అమ్మఒడి,ఇళ్లపట్టాలు,ఇలా చెప్పుకుంటే పోతే ప్రతి పథకంలో మహిళలకు పెద్దపీట వేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు.మహిళలకు కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో సైతం 50 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు.ఇంటికి దీపం ఇళ్లాలు అని ఆలోచించిన సిఎం జగనన్న మహిళలు బాగుంటే ఆ గృహమే కాదు,గ్రామం, మండలం,జిల్లా,రాష్ట్రం బాగుంటుందని తలంచి ఎన్నెన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు.దేశంలోనే ఏ రాష్ట్రం చేయనటువంటి పథకాలు మహిళల రక్షణకై దిశ చట్టాలు,యాప్‌ను అమలు చేస్తూ వైకాపా ప్రభుత్వం ముందకు సాగుతుందన్నారు.నాడు చంద్రబాబునాయుడు పొదుపుమహిళల నెత్తిన అప్పులు పెడితే నేడు జగనన్న ప్రభుత్వం వచ్చాక వాటిని తీర్చడం జరిగిందన్నారు. ఇంతటి ప్రాధాన్యత ఇస్తున్న సిఎం జగనన్నకు మహిళల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు అద్భుత అవిష్కరణ

నంద్యాల సిటి, సెప్టెంబరు 25, ప్రభాతవార్తః ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మన దేశంలో ప్రవేశపెట్టిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు అద్భుత అవిష్కరణ అని బిజెపి సీనియర్ నాయకులు చింతా నాగేశ్వర్‌రావు తెలిపారు. ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 9 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కాచిగూడ-యశ్వంత్‌పూర్ మధ్య ప్రవేశపెట్టిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు మన జిల్లాలోని కర్నూలు, డోన్, అనంతపురం మీదుగా వెళ్తుందన్నారు. ఇటీవల కర్నూలుకు వచ్చిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు బైరెడ్డి శబరితోపాటు తాను వెళ్లి పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈరైలు గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుందన్నారు. దీని వల్ల సమయం ఎంతో ఆదా అవుతుండడంతో పాటు ఇంటిరియల్ సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని తెలిపారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు మేడా మురళీధర్, రాధకృష్ణ, రమేష్‌లు పాల్గొన్నారు.

గల్లంతు అయిన మృతదేహం లభ్యం

బండిఆత్మకూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్తః మండలంలోని జిసిపాలెం గ్రామ శివారులో మద్దిలేరు వాగులో ప్రమాదవశాత్తుపడి నరసప్ప (40) అనే వ్యక్తి గల్లంతు అయిన విషయం విధితమే. స్థానిక పోలీసులు గాలించినా నరసప్ప అచూకి లభ్యం కాకపోవడంతో సోమవారం జిల్లా కలెక్టరు మనజీర్‌జిలాని సమూన్ ఆదేశాల మేరకు ఎస్‌డిఆర్‌ఎఫ్ 15 మంది సభ్యులు సంఘటనస్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. వాగులోని పొదల్లో మృతదేహం లభ్యం కావడంతో శవపరీక్ష నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ప్రపంచ ఫార్మసిస్టు దినోత్సవ శుభాకాంక్షలు

కర్నూలు అర్బన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్తః కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సెప్టెంబర్ 25న ప్రపంచ ఫార్మసిస్టు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫార్మసిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. అసుపత్రి సూపరింటెండెంట్ డా.వి రంగారెడ్డి మాట్లాడుతూ రిటైర్డు అయిన ఫార్మసిస్టులను,ఫార్మసిస్టు సూపర్‌వైజర్ కెవి సుబ్రమణ్యం, ఫార్మసిస్టు ఉశేన్ సాహెబ్‌లను ఘనంగా సన్మానించి ఆసుపత్రి ఫార్మసిస్టులకు శాలువ, పూలమాలలతో సన్మానించి వారికి ఫార్మసిస్టు దే శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి పేషెంట్‌లకు సంబంధించి ప్రతి మెడిషిన్ ఇచ్చే విషయంలో వారిదే కీలకమైన పాత్ర అని ఫార్మసిస్టులను కొనియాడారు. ఆసుపత్రిని మరియు పేషెంట్‌లకు మెరుగైన వైద్యసేవలను అందించాలని ఫార్మసిస్టులకు సూచించారు. ఈకార్యక్రమానికి స్టోర్‌మెడికల్ ఆఫీసర్ డా.శారదా, డా.సునీల్ ప్రశాంత్, అసుపత్రి అడ్మినిస్ట్రేటర్స్ శివబాల నగంజన్, ఫార్మసిస్టులు శర్మ, నరసింహారావు మరియు ఫార్మసిస్టులు తదితరులు పాల్గొన్నారు.

రాసలీల కామాందుడుపై విచారణ

- మున్సిపల్ రిజినల్ డైరెక్టర్ సంజీవకుమార్

ఆత్మకూరు సెప్టెంబర్25 ,ప్రభాతవార్త: గత నెలలో ఆత్మకూరు మున్సిపాలిటిలో అనాధికార ఉద్యోగితో రాసలీల కామాందుడు టౌన్ ప్లానింగ్ అధికారి సునిల్ రాజు చేసిన కామానికి కళ్లు మునుకోని దేవాలయం లాంటి ప్రభుత్వ కార్యాలయాని ఆపవిత్రం చేశారనే విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెల్లడంతో సోమవారం ఆత్మకూరు మున్సిపాలిటి కార్యాలయంలో రాసలీల కామాందుడుపై విచారణ కొనసాగించారు. ఈ విచారణలో మున్సిపల్ రిజనల్ డైరెక్టర్ సంజీవకుమార్, కమీషనర్ పెనుకొండ శ్రీనివాసరావులు హాజరైయ్యారు. ఈ విచారణలో మరికొని వాస్తవ విషయాలు అధికారి ముందుకు వచ్చి కొందరు ఉద్యోగులు, బయటి వ్యక్తులు చెప్పడంతో మరోసారి త్వరలోనే విచారణ ఉంటుందని అనే విషయాని రిజినల్ డైరెక్టర్ మీడియాకు వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయంలో విధులు నిర్వహించుకుంటు ప్రభుత్వ ఉద్యోగిగా ఇలాంటి రాసలీలలు అసాంఘిక కార్యాక్రమాలకు పాల్పడుతే ఉన్నతాధికారులు ససెండ్ వేటు వేయకతప్పదని స్పష్టం చేశారు. ఏదిఏమైన్నప్పటికి తప్పు చేసిన వారిపై మున్సిపల్ శాఖ అధికారులు కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని చెప్పారు.

ఉరుకుంద ఈరన్నస్వామివారి హుండీ లెక్కింపు

కౌతాళం, సెప్టెంబర్25, ప్రభాతవార్త ; మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్నస్వామి వారి ఆలయంలో సోమవారం ఆలయ ఈఓ వాణి, పాలకమండలి చైర్మన్ ఆర్.నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో నగదు రూ.24,41,901, బంగారం 1 గ్రాము 220 మి.గ్రా., సిల్వర్ 5కేజీల 200 గ్రాములు వచ్చిందన్నారు. వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వినియోగిస్తామని ఈఓ చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, ఆదోని కార్యనిర్వహణాధికారి గ్రేడ్-1 పీసీ రాంప్రసాద్, సేవకులు పాల్గొన్నారు.

సంగమేశ్వరంలో ప్రత్యేక పూజలు

కొత్తపల్లి,సెప్టెంబర్25,ప్రభాతవార్త ; సప్తనదుల సంగమేశ్వరంలో ఉమామహేశ్వరాలయంలో సోమవారం ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా సప్తనది జలాలతో జలాభిషేకం,కుంకుమార్చన, పుష్పార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కాయ,కర్పూరము సమర్పించి ఉమామహేశ్వరుడిని దర్శించుకున్నారు.

ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నివేదిక పంపండి-కెఇ శ్యాంబాబు

వెల్దుర్తి,సెప్టెంబర్25,ప్రభాతవార్త : ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు వెల్దుర్తి ఇఓఆర్ నివేదిక పంపాలని పత్తికొండ నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ కెఇ శ్యాంబాబు సోమవారం వెల్దుర్తి తహశీల్దార్ కార్యాలయంలో పార్టీ లెటర్‌ప్యాడ్‌పై స్పందనలో కోరారు.స్పందనలో ఆయన తెలిపిన వివరాల మేరకు మండలంలోని చెరుకులపాడు గ్రామపంచాయతీ మజారా గ్రామమైన కొసనాపల్లి బూత్‌నెంబర్ 197లో ఓటర్ల సంఖ్య సుమారు 800 ఉందన్నారు.ఓటర్లు ఓటు వేసేందుకు చెరుకులపాడుకు రావాలంటే దాదాపు 3 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుందన్నారు.అయితే రెవెన్యూ అధికారులు,గ్రామ వాలంటీర్లు కొత్తబూతు వద్దు అని సంతకాల సేకరణ చేస్తున్నారని తమకు సమాచారం వచ్చిందన్నారు.కొసనాపల్లిలోనే ఓటర్ల కోసం కొత్త బూతు ఏర్పాటుచేయాలని ఆయన కోరారు.

యాగంటి ఉమామహేశ్వరస్వామివారికి పల్లకి మహోత్సవం

బనగానపల్లె,సెప్టెంబర్25,ప్రభాతవార్త: మండలంలోని యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు సోమవారం పల్లకి మహోత్సవం నిర్వహించారు.ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం స్వామిఅమ్మవార్లను నందిమండపం నందు పల్లకిలో వేచేంపుచేసి పూజల అనంతరం ఆలయం నందు పల్లకి మహోత్సవం నిర్వహించారు.అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి,ఆలయ పాలక మండలి చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి,అర్చకులు, ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

అయ్యముఖ్యమంత్రిగారు.... ఓపిఎస్‌కు అనుమతి ఇవ్వండయ్య...

నంద్యాల విద్య, సెప్టెంబరు 25, ప్రభాతవార్తః ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఈనాటి ముఖ్యమంత్రి సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ పథకాన్ని అమలు చేస్తామని హామి ఇచ్చి ఇప్పుడు జిపిఎస్ అంటూ ఉద్యోగ, ఉపాధ్యాయులను వెన్నుపోటు పొడుస్తున్నారని ఫ్యాప్టో నాయకులు అవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రమైన నంద్యాలలో ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ అదేశాల మేరకు ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని స్థానిక బొమ్మలసత్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. సోమవారం పెద్ద సంఖ్యలో జిల్లా వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఫ్యాప్టో చైర్మన్ మాధవస్వామి, సెక్రెటరీ జనరల్ సుబ్బన్నల ఆధ్వర్యంలో ఉద్యోగులు పాల్గొని ప్రసంగించారు. జిపిఎస్ ఉద్యోగుల పాలిట ఉరితాడు అన్నారు. 30 సంవత్సరాలకు పైగా ప్రభుత్వానికి ప్రజలకు ఉద్యోగంలోసేవ చేస్తే వృద్ధాప్యంలో కనీసం బ్రతకడానికి భద్రత లేకుండా పోతుందని అవేదన వ్యక్తం చేశారు. పాతపెన్షన్ పునరుద్ధరించేవరకు పోరాటాలు కొనసాగుతాయన్నారు. దేశంలో అనేక రాష్ట్రాలు ఉద్యోగస్థుల కొరక మేరకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఎంపీలకు, ఎమ్మెల్యేలకు పెన్షన్ ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. ఉద్యోగులు మేల్కోనకపోతే భవిష్యత్తులో మరింత నష్టపోయే అవకాశం ఉందన్నారు. పెన్షన్ అనేది ఉద్యోగస్థుల ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు. కార్య క్రమంలో డిప్యూటి సెక్రెటరీ జనరల్ ప్రసాద్ అజాంబేగ్, జమాన దస్తగిరి, ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసులు, రామచంద్రారెడ్డి, రామనరసింహా, శివారెడ్డి, కన్నయ్య, సత్యప్రకాష్, ప్రసాద్, కృష్ణార్జునన్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యా జయంతి వేడుకలు

కోవెలకుంట్ల,సెప్టెంబరు 25,ప్రభాతవార్త : పట్టణంలో దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు బిజేపి మండల అధ్యక్షులు రవిత్యేజరెడ్డి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్టు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజ్జిగాల్ల లింగన్న జిల్లా ప్రదానకార్యదర్శి షేక్ చాందినీలు చెప్పారు. సోమవారము దీన్ దయాల ఉపాధ్యాయుని జన్మదినము కావడము అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాల్లు అర్పించామన్నారు. ముఖ్యంగా దేశం వ్యాప్తంగా జనసంఘ పార్టిని స్థాపించిహర్శనిశలు తిరిగి పార్టి ప్రతిష్టపరచి ఈ నాడు దేశ విదేశాలల్లో బలమైన పార్టిగా ప్రపంచ దేశాలు కొనియాడే విదముగా తీర్చిదిద్దారు.అ ఘనత మన దేవ ప్రదాని నరేంద్రమోడీకి చెందుతుందని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షలు వెంకటసుబ్బయ్య, జిల్లా కార్యదర్శి మండుల సీతారామయ్య,సీనియర్ లాయరు వెంకటకుళాయి,బిసి దస్తగిరి,రంగన్న, తదితరులు పాల్గొన్నారు.

బాబు అరెస్టుతో రాష్ట్రం అట్టుడికిపోతుంటే జగన్ పట్టించుకోకపోవడం విశేషం

నంద్యాల, సెప్టెంబరు 25, ప్రభాతవార్తః చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా 13వ రోజు నిరాహారదీక్షల్లో అర్యవైశ్య సామాజిక వర్గం నాయకులు పాల్గొన్నారు. దీక్షలకు సంఘీభావంగా మాజీ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు బయటకు వస్తారన్న అశాభావంతో ఉన్నారని జగన్‌మోహన్‌రెడ్డి వ్యవస్థలను మేనేజ్‌చేసి చంద్రబాబును ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశ్యంతో కక్షపూరితంగా ఆయనను బయటకు రాకుండా చేస్తున్నారని ఆరోపించారు. సుప్రీంకోర్టులో వేసిన క్యాష్ పిటిషన్ నేడు విచారణకు వచ్చే అవకాశం ఉందని అందులో కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అందరం ఆశిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటిలో ఒక్కొక్క తెలుగుదేశం కార్యకర్త సైనికుడిలా బయటకు రావాలని పిలుపునిచ్చారు. నారా చంద్రబాబు వల్ల రాష్ట్రంలో కియా, సెల్‌కాన్ కంపెనీలు వచ్చాయని లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు వుంటేనే రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతుందన్నారు.దీక్షలో వైశ్యసామాజిక వర్గం నాయకులు వినయ్‌కుమార్, సముద్రాల సూరయ్య, నేరేళ్ళ వీరయ్య, రాజశేఖర్, విజయశేఖర్, ఆశోక్, రవికుమార్, అజయ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు. రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి జిల్లాల శ్రీరాములు, సెవెల్ హిల్స్ ఆసుపత్రి మరియు కాత్యాయిని మెడికల్ స్టోర్ యజమాని దీక్షకు మద్దతు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి నిమ్మరసం సాయంత్రం దీక్షను విరమింపజేశారు.

లక్ష్మాపురం ముస్లీంకాలనీలో చినుకుపడితే చాలు రోడ్డు చిత్తడే !

పగిడ్యాల, సెప్టంబరు 25,ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం రోడ్ల నిర్మాణం కోసం లక్షలాధిరూపాయల నిధులు మంజూరు చేస్తుంది. రోడ్లు నాణ